
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 15 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08





## తాలు తరుగు లేకుండా తేవాలి

కేంద్రాలకు తెచ్చి మద్దతు పొందాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

2



# చెత్తతో నిండిన శామీర్ పేట

జవహర్ నగర్‌ను తలపించేలా శామీర్ పేట్ డంపింగ్ యార్డు

చెత్త డంపింగ్‌తో పొంచి ఉన్న ప్రమాదం

పశువులకు మేతగా శామీర్ పేట్ చెత్త డంపింగ్

శామీర్ పేట చెత్తతో నిండుకుంది. ఐదారు గ్రామాలచెత్తతో శామీర్ పేట ఇక జవహర్ నగర్ ను తలపించేలా ఉంది. తూంకుంట మున్సిపల్ పరిధిలోని మండల కేంద్రమైన శామీర్ పేట్ గ్రామంలో చెత్త డంపింగ్ వేయడంతో మున్ముందు మరో జవహర్ నగర్ డంపింగ్ యార్డు లాగా మరే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని తూంకుంట, దేవరయాంజాల్, పోతాయిపల్లి, శామీర్ పేట్, బాబాగూడ, బొమ్మరాశిపేట్ గ్రామాలకు సంబంధించిన చెత్తను శామీర్ పేట్ లోనే డంప్ చేస్తున్నారు. మున్సిపల్ ప్రాంతానికి సంబంధించిన చెత్తను శామీర్ పేట్ గ్రామం నుండి బాబాగూడ వెళ్లే మార్గంలోని ఓ వెంచర్ ప్రాంతంలో వేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. దుర్వాసనతో పాటు చెత్త నుండి వస్తున్న వ్యర్థ జలాలు శామీర్ పేట్ లోని బురుగు చెరువులో కలుస్తుంది. ఇలా వ్యర్థాలు, వ్యర్థాల నుండి వచ్చే కలుషిత జలాల వల్ల అక్కడి ప్రాంత ప్రజలు రోగాల భారిన పడే ప్రమాదం ఉంది. ఆ చెత్త డంపింగ్ లో పశు వులు, పందులు, పక్షులు మేస్తుండడంతో పాటు చుట్టు ప్రక్కల ప్రజలకు, అటు గుండా పోయే ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది.

మేడ్చల్, అక్షిత ప్రతినిధి :

- వివరాలు 5వ పేజీలో..

## ప్రశాంతత, జ్ఞానానికి ప్రేరణ బుద్ధవనం

మతం కాదు.. దమ్మ మార్గం

బుద్ధవనంలో ఘనంగా దమ్మ విజయ వేడుకలు

ప్రొఫెసర్ మహేష్ దియోకర్





**నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి :** బౌద్ధం ఒక మతం కాదని అది జీవన విధానం తెలిపే ఒక దమ్మ మార్గమని పూణే యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ దియోకర్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ లోని బుద్ధ వనములో దమ్మ విజయ ..మిగతా 2లో





## సత్వర సేవలకు పౌర సేవ కేంద్రం

నూతన మున్సిపాలిటీలతో సమగ్ర అభివృద్ధి సంక్షేమం

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పౌర సేవ కేంద్రం ప్రారంభం అభినందనీయం

నూతన మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** సత్వర సేవలకు పౌర సేవ కేంద్రం ఉపయుక్తంగా ఉండనుంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో నగరీకరణ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామపంచాయతీలను అప్ గ్రేడ్ చేస్తూ నూతన మున్సిపాలిటీలను ..మిగతా 2లో

## కురుమిద్ద జాతి రత్నానికి ఉత్తమ సేవా పురస్కారం

ఉత్కృష్ట అవార్డుకు హెూంగార్డు మూలి కృష్ణ ఎంపిక

డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం

మూలీ కృష్ణకు పురస్కారంపట్ల సర్వత్రా హర్షం

కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ అవార్డుతో మరింత బాధ్యతగా విధులు

2





## కురుమిద్ద జాతి రత్నానికి ఉత్తమ సేవా పురస్కారం





**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** సత్యం, న్యాయం, ధర్మం కనిపించే ఈ మూడు సింహాలు చట్టానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమే పోలీస్ అంటారు. పువ్వు పుట్టగానే పరిమళించిందన్న చందంగా అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణ చిన్న వయసులోనే పోలీస్ హెూంగార్డు వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన మూలి కృష్ణ విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందజేసింది. ఈ పురస్కారం మెడల్ ను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినందించారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి హెూంగార్డు మూలి కృష్ణ స్వీకరించిన అవార్డు ఆదర్శం కాగలదని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం లభించిందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కురుమిద్ద గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి వృత్తిలో ప్రతిభ కనబరుస్తూ, సుదీర్ఘ కాలంగా హెూంగార్డుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ అందరికీ కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం తన వృత్తి సేవలను గుర్తించి అందించిన పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మూలి కృష్ణ చెప్పారు. విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని అన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉత్కృష్ట పథకం అందిస్తున్నందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు మూలి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

## తాలు తరుగు లేకుండా తేవాలి

### కేంద్రాలకు తెచ్చి మద్దతు పొందాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దోరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు. తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

# సత్వర సేవలకు పౌర సేవ కేంద్రం

**మొదటి పేజీ తరువాయి...**

ఏర్పాటు చేయడం జరిగిందని.. వీటి ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌర సేవా కేంద్రాన్ని మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రెటరీ శ్రీదేవితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాబోయే తరాలకు మెరుగైన సౌకర్యాలు, అభివృద్ధితో కూడిన పట్టణాలను అందించాలన్న లక్ష్యంతోనే గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పెద్ద ఎత్తున నిధులతో పాటు సమీకృత అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యం అవుతుందని తెలిపారు. పౌర సేవ కేంద్రాల ద్వారా ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి సత్వరమే పరిష్కారం అందించేందుకు వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రతి ప్రభుత్వ శాఖలో





జవాబుదారితనం పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. నూతన మున్సిపాలిటీలకు సైతం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గంలో పరిపాలన సౌలభ్యం, సమీకృత అభివృద్ధి కోసం నూతనంగా ఐదు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రూ.15 కోట్ల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయతీల కంటే మెరుగైన పరిపాలన అభివృద్ధి మున్సిపాలిటీల ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 2047 విజన్ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసాకు అకౌంటబిలిటీ ఉంటుందని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ పౌర సేవ కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఫల్గుణ కుమార్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతతత, జ్ఞానానికి ప్రేరణ బుద్ధవనం

**మొదటి పేజీ తరువాయి...**

వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించిన అనంతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్ఞాన జ్యోతిని వెలిగించారు.

అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మహేష్ దియేటర్ మాట్లాడుతూ బుద్ధుని దమ్మచక్ర ప్రవర్తన సారాంశాన్ని విస్తరిస్తూ అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజుని దమ్మ విజయముగా చెప్పబడుతుందన్నారు. ఇదే రోజున డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బుద్ధుని బోధనలకు అమితంగా ఆకర్షకులై బౌద్ధాన్ని స్వీకరించారు అన్నారు.

బౌద్ధ ధమ్మముతో సమత మమత సహెూదర తత్వం, విరాసిల్లిందన్నారు. ఆనాడు పాలి భాషలో అనేక ధమ్మ శాసనాలను ప్రపంచ నలుమూలల అశోక చక్రవర్తి విస్తరింపజేసి ప్రపంచం అంతట దమ్మ లిపి శాసనాల రూపంలో బుద్ధ దమ్మ సారాంశాన్ని వ్యాప్తి చేశారన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అసమానతలను రూపుమాపడానికి మనిషిలో ప్రేమ కరుణలను,సద్గర్మాన్ని సాధించడానికి, సమానత్వాన్ని కలిగించడం కోసం బుద్ధ దమ్మమే మార్గమని చాటాడన్నారు. ఇలాంటి మహాత్ములు స్వీకరించిన సద్ధర్మాన్ని ముందుకు




తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు. వీటన్నిటికీ బుద్ధవనం కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. బుద్ధ వనంలో బుద్ధుని బోధనలు తెలియజేసేలా ఒక విద్యా కేంద్రం ఏర్పాటు చేయాలని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యకు సూచించారు. అనంతరం మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్

డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ బుద్ధవనం తెలంగాణకు బ్యాండ్ మార్కుగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రశాంతతకు, దమ్మానికి, జ్ఞానానికి, ప్రేరణకు మారుపేరుగా బుద్ధవనం నిలుస్తుంది అన్నారు. బుద్ధిష్ట స్టడీస్ లో సర్టిఫికేషన్ విద్యను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుద్ధుని బోధనలు, బుద్ధుని దమ్మసారం బుద్ధవనం కేంద్రంగా ప్రచారం జరగాలని రాబోయే 10 నుండి 15 సంవత్సరాలలో బుద్ధవనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. బుద్ధ వనములో విద్యా కేంద్రానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అనంతరం హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో బుద్ధ వనంలో బౌద్ధ అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానమని బౌద్ధ దమ్మ ఆవశ్యకతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధ ధమ్మం తెలంగాణలో ఎలా ప్రవేశించిందని వివరించారు. బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి జరుగుతుందని ఇప్పటికే డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, నల్గొండ జిల్లా టూరిజం అధికారి శివాజీ, బుద్ధవనం ఆర్ట్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు, బౌద్ధ అభిమానులు, బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పిఎం సురక్ష బీమాకు అర్హులను గుర్తించాలి

**మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రధాన మంత్రి సురక్ష యోజన కింద అర్హులను నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. పిఎం సురక్ష బీమా యోజన పథకంపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్







మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని పట్టణంలోని ప్రతి ఒక్కరితో మెప్మా రిసోర్స్ పర్సన్స్ ఎన్రోల్మెంట్ చేయించాలన్నారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం ఏడాదికి ప్రీమియం 20 రూపాయలు మాత్రమే చెల్లించాలని అన్నారు దీనికి 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వారు అర్హులన్నారు. బీమా పాక్షిక వైకల్యంపై అయితే ఒక చేయిలేదు ఒక పాదం ఉపయోగించలేకపోయినట్లైతే వీరికి అర్హత కల్పిస్తామన్నారు. కుటుంబంలో ఎవరికైనా ప్రమాదవశాత్తు మరణం సంబంధించినట్లయితే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ స్కీమును ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా జూన్ ఒకటి నుండి మే 31 వరకు ఈ బీమా కవర్ అందుబాటులో ఉంటుందన్నారు. పిఎం సురక్ష బీమా యోజన పథకం కింద అమెజాన్, మీ షో,మీ జొమోటో, ఫ్లిప్కార్ట్ తదితర షాపింగ్ మాల్ లో పనిచేస్తున్న సేల్స్ మెన్స్ కూడా అర్హులే అన్నారు. పిఎం సురక్ష బీమా యోజన పథకంలో సభ్యులను చేర్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, యూనియన్ బ్యాంకు అధికారి నవీన్, మెప్మా టిఎంసి పి.ఐక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మణికొండలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటి పనులను పరిశీలించిన కే రామకృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మణికొండ మున్సిపాలిటీలో మణికొండ క్వార్టర్స్ వద్ద నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇంటి పనులను ఇంటియజమానులను మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇంట్లో మంజూరు చేస్తుందని ముఖ్యంగా ఇంటి నిర్మాణానికి అవసరమైన ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకుడు శ్రవణ్ కుమార్ గంగాధర్ తదితరులు

ఇందులో మా ఇంటికి కరెంటు తీగలు అడ్డు రావడంతో ఇంటి నిర్మాణం ఆలస్యం అవుతుండడం వలన బాధితుడు విజ్ఞప్తి మేరకు ఇంటిని పరిశీలించడం జరిగింది. అలాగే ట్రాన్స్కో అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించేందుకు రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.

## ఉచిత మగ్గం శిక్షణ



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14, అక్షిత న్యూస్:** పట్టణంలోని విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ నందు రామానంద తీర్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలు ఉచితంగా మగ్గం వర్క్స్ శిక్షణను నేర్పించనున్నట్లు మాజీ కౌన్సిలర్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి పావని కృపాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్లను ఈనెల 20 వరకు 9948039563 నెంబర్ ఫోన్ చేసి నమోదు చేసుకుని ఉచిత శిక్షణను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రామ్కీ యాదవ్



**వరంగల్, అక్షిత బ్యూరో:** 12వ డివిజన్‌కి చెందిన చందు కొమరయ్య మరణించగా, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ నాగనబోయిన రామ్‌కీ యాదవ్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి మనుమడు వినయ్‌ను పరామర్శించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రామ్కీ యాదవ్ మాట్లాడుతూ డివిజన్లో ప్రజలే ఎదుర్కొనే సమస్యలు పరిష్కారం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని పేదరికంలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకునేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ నాయకులు సతీష్, పవన్, ఆత్మకూర్ రఘు, ప్రసాంత్ గార్లు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి

**బాలికల సంరక్షణ ఎంతో అవసరం**

**జనంపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు**

**హాజరైన ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి** బాలికల అన్ని రంగాలలో ముందుండాల ని, సంరక్షణ ఎంతో అవసరమని మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల %ఉ% కళాశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల




ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కి మొత్తం 460 విద్యార్థులు హాజరైనారు. హాజరైన విద్యార్థులకి బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 18న జరగబోయే బీసీ బందును విజయవంతం చేయండి

**బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు**

**అక్షిత న్యూస్ మునగాల** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహించ తలపెట్టిన బందును విజయవంతం చేయాలని బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్మారావు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బరకతగూడెం లో ఏర్పాటుచేసిన బీసీ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అన్ని పార్టీలు కూడా బీసీలను



బలపరిచి రాజ్యాధికారం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు దీనిలో భాగంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలను తదితర రంగాలను బంద్ చేస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బదేటి సత్యం మాచర్ల కోటయ్య బుర్రి హరిబాబు అక్కెనపల్లి ఉపేందర్ సతీష్ నరేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# సింథటిక్ ట్రాక్ ఓపెన్ జిమ్‌కు కృషి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయమై ఉదయపు నడక ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానం నల్గొండకు ఒక మంచి గుర్తింపు అని అన్నారు. ఎన్ జి కళాశాల



మైదానంలో మంచి క్రీడా సౌకర్యాలను కల్పించే విషయంలో మున్సిపల్ లేదా జిల్లా యంత్రాంగం నిధులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి అత్యవసర సౌకర్యాలన్నిటిని కల్పించే విషయంపై దృష్టి సారిస్తామని ,ఇందుకుగాను సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి సమర్పిస్తే త్వరితగతిన వాటిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఎన్ జి కళాశాల మైదానం స్థలాన్ని ఎవరు ఆక్రమించుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,వాకర్స్ అసోసియేషన్ నుండి బండారు ప్రకాష్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు, గోనారెడ్డి, సౌరయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి ,సరళ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువా, మొమెంటులతో సత్కరించారు.

## గద్దల రమేష్‌కు అభినందనలు తెలిపిన కోనేరు సత్యనారాయణ



**భద్రాద్రి కొత్తగూడెం /అక్షిత ప్రతినిధి.** పాల్వంచ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియమితులైన మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అభినందించారు. ఈ సందర్భంగా కోనేరు మాట్లాడుతూ, రమేష్ నాయకత్వంలో ఎస్సీ సెల్ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా ఉంటారని పేర్కొన్నారు. పార్టీకి రమేష్ సేవలు విశేషమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కొమ్మూరు విజయ్, కిషోర్, బాలు నాయక్, దండోరా శ్రీను, మాజీ కౌన్సిలర్ మసూద్, మాజీ సర్పంచ్ భగవత్ సింగ్, ఐకే సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 16న ఖమ్మంలో జాబ్ మేళా

### జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్

### ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 16న గురువారం ఉదయం 10.00 గంటలకు గాంధీ చౌక్ లోని కోటాక్ మహేంద్ర బ్యాంక్ పైన గల రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ లో సేల్స్ మేనేజర్ పోస్టులకు ఏదేని డిగ్రీ అర్హత గల 25 నుండి 40 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 40 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం 10 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ యువకులు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాణాసంచా విక్రయించేందుకు అనుమతి తప్పనిసరి



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14, అక్షిత న్యూస్:** పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయించేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరి అని కమీషనర్ హన్మంత రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా విక్రయించినట్లు తెలిస్తే మున్సిపల్ యాక్ట్-2019, ట్రేడ్ లైసెన్స్ రూల్స్ ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అర్బీనగర్ ప్రజాసమస్యల పరిష్కారమే కాలనీ సంక్షేమ సంఘం ఉద్దేశం

### ఉపాధ్యక్షుడు గుర్రం పల్లి అశోక్ యాదవ్



**శంషాబాద్ అక్షిత ప్రతినిధి:** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని అర్బీనగర్ ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాలనీ సంక్షేమ సంఘం ముఖ్య ఉద్దేశమని సంఘం ఉపాధ్యక్షులు గుర్రం పల్లి అశోక్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.... అర్బీనగర్ కాలనీ ప్రజాసమస్యలు పరిష్కరించేందుకోసమే సంక్షేమ సంఘం ఏర్పడిందని గుర్తు చేశారు. కాలనిలో ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తిన కాలనీ సంక్షేమ సంఘం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ప్రదానంగా కాలనిలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తున్నారని తద్వారా దోమల బెడదా అధికమై ప్రజలు అంటురోగాల భారిన పడుతున్నారని అన్నారు. ఈసమస్యను తక్షణమే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. కాలనీ వెనుక భాగంలో పిరంగినాలా సమస్య అధికంగా ఉందని ముక్యంగా దూర్వసనకు, దోమల బెడదకు నిలయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు అర్బీనగర్ బస్తిలోని సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బస్తి సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని బస్తివాసులను అయన హామీఇచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కాలనీ సంక్షేమ సంఘం దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంఘం తరఫున మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా తమ పని చేస్తామని అశోక్ యాదవ్ తెలిపారు.

## అందరి ఏకాభిప్రాయంతోనే అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది

### ఏఐసీసీ పరిశీలకుడు నవజ్యోతి పట్నాయక్




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమానికి ముఖ్య అతిథి ఏఐసీసీ పరిశీలకులు నవ జ్యోతి పట్నాయక్ తో కలిసి పాల్గొన్న రాష్ట్రమంత్రి కొండా సురేఖ, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజ్, సారయ్య, కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి,లు పాలొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణం, పార్టీ బలోపేతం దిశగా కార్యకర్తలు, నాయకుల సమిష్టి అభిప్రాయాల ఆధారంగా అధ్యక్షుడిని పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడి ఎంపికలో అందరి అభిప్రాయాలను గౌరవించి, పార్టీ ఐక్యతను బలపరుస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా పార్టీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జవహార్ నగర్ డంపింగ్ యార్డును తలపిస్తున్న శామీర్ పేట్ చెత్త డంపింగ్ ప్రాంతం

**రాబోయే రోజుల్లో చెత్త డంపింగ్‌తో పొంచి ఉన్న ప్రమాదం**

**పశువులకు మేతగా మారిన శామీర్ పేట్ లోని చెత్త డంపింగ్**

**నిరూపయోగంగా ఉన్న డంపింగ్ యార్డులు**

**ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా వృధానేనా ? ..**




**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** తూంకుంట మున్సిపల్ పరిధిలోని మండల కేంద్రమైన శామీర్ పేట్ గ్రామంలో చెత్త డంపింగ్ వేయడంతో మున్ముందు మరో జవహార్ నగర్ డంపింగ్ యార్డు లాగా మరే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని తూంకుంట, దేవరయాంజాల్, పోతాయిపల్లి, శామీర్ పేట్, బాబాగూడ, బొమ్మరాశిపేట్ గ్రామాలకు సంబందించిన చెత్తను శామీర్ పేట్ లోనే డంప్ చేస్తున్నారు. మున్సిపల్ ప్రాంతానికి సంబందించిన చెత్తను శామీర్ పేట్ గ్రామం నుండి బాబాగూడ వెల్లే మార్గంలోని ఓ వెంచర్ ప్రాంతంలో వేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. దుర్వాసనతో పాటు చెత్త నుండి వస్తున్న వ్యర్థ జలాలు శామీర్ పేట్ లోని బురుగు చెరువు లో కలుస్తుంది. ఇలా వ్యర్థాలు, వ్యర్థాల నుండి వచ్చే కలుషిత జలాల వల్ల అక్కడి ప్రాంత ప్రజలు రోగాల భారిన పడే ప్రమాదం ఉంది. ఆ చెత్త డంపింగ్ లో పశువులు, పందులు, పక్షులు మేస్తుండడంతో పాటు చుట్టు ప్రక్కల ప్రజలకు, అటు గుండా పోయే ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. అప్పుడు, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుద్ధ్యంపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టినా అవి శూన్యంగానే మారిందని శామీర్ పేట్ చెత్త డంపింగ్ ను చూస్తే ఇట్టే అర్ధమవుతుంది. గ్రామాల్లో, పట్టణాల్లో, ప్రతి వార్డుకి, గల్లీకి తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని



చెప్పడం జరిగింది. అలా వేరు వేరుగా వేసిన చెత్తను డంపింగ్ యార్డులలో పేపర్ అట్టలు, గాజు బాటిళ్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, మెటల్ ఎలక్ట్రిక్ వస్తువులు, టెప్పులు, బ్యాగులు ఇలా వేరు వేరుగా వేసి కంపోస్ట్ తయారు చేసే కేంద్రాలను ఏర్పాటు చేశారు. వాటిని వాడుకోవడంలో మున్సిపల్ అధికారులు విఫలం అవ్వడంతో మున్సిపల్ కు చెందిన చెత్త మొత్తం శామీర్ పేట్ లోనే డంప్ చేస్తున్నారు. శామీర్ పేట్ నుండి బాబాగూడ, బాబాగూడ నుండి శామీర్ పేట్ కు వచ్చి వెల్లే వారికి చెత్త డంప్ తో దుర్వాసన, చెత్త స్వాగతం పలుకుతుంది.

**పశువులకు మేతగా మారిన చెత్త డంపింగ్**

తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట్ లో వేస్తున్న చెత్త డంపింగ్ పశువులకు, పందులకు మేతగా మారింది. ఓ స్థలంలో మున్సిపల్ పరిధి నుండి మొత్తం చెత్త వేయడంతో గడ్డి మేసే పశువులు ఆ చెత్తను మేస్తున్నాయి. మున్సిపల్ నుండి చెత్త వేస్తున్నారు కానీ ఆ ప్రాంతానికి పశువులు, ప్రజలు వెల్లకుండా ఉండేందుకు ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడంతో పశువులు చెత్తను మేతగా మేస్తున్నాయి. కుల్లిపోయిన ఆహారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు పేపర్లు ఉండడంతో పశువులు వాటిని మేస్తూ రోగాల భారిన పడే ప్రమాదం లేకపోలేదు. అదేవిదంగా పందులతో కలిసి పశువులు వ్యర్థాలను మేస్తుండడంతో రోగాల భారిన పడే అవకాశం ఉంది. చెత్త డంపింగ్ వద్ద పందువు మేత మేస్తుండడంతో పాటు శామీర్ పేట్ నుండి బాబాగూడ వెల్లే రహదారిపైకి రావడంతో వాహనా దారులకు అడ్డు వచ్చి రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.

**నిరూపయోగంగా ఉన్న డంపింగ్ యార్డులు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెత్త సేకరణపై ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఫలితం సూన్యంగానే మారిందని చెప్పవచ్చు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ప్రతి గ్రామంలో చెత్త డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఆ డంపింగ్ యార్డులు ఉపయోగంలోకి తీసుకోక పోవడంతో నిరూపయోగంగా ఉండిపోయాయి. తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్ పేట్, బొమ్మరాశిపేట్, బాబాగూడా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరూపయోగంగా ఉండిపోయాయి. గ్రామాల్లోని ప్రతి ఇంటికి పారిశుద్య కార్మికులు ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరిస్తారు. అలా సేకరించిన చెత్తను చెత్త డంపింగ్ యార్డులలో చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డులో వేస్తారు. తడి చెత్త, పొడి చెత్త ను వేరు వేరుగా వేయాలని ఎన్నో సార్లు ప్రచారాలు చేస్తూ ప్రజలకు అవగాహణ కల్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డులో పేపర్ అట్టలు, గాజు బాటిళ్లు, ప్లాస్టిక్ బాటిళ్లు, మెటల్ ఎలక్ట్రిక్ వస్తువులు, టెప్పులు, బ్యాగులు ఇలా వేరు వేరుగా వేసి కంపోస్ట్ తయారు చేసే కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాని వాటిని ఉపయోగించుకోకపోవడంతో నిరూపయోగంగ ఉన్నాయి.

**ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా వృధానేనా ?..**

చెత్త డంపింగ్ పై అధికారులు, నాయకులు, ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వృధాగానే మారిందని శామీర్ పేట్ లే వేసే చెత్త డంపింగ్ ను చూస్తే అర్ధమవుతుంది. సుమారు 5 సంవత్సరాలుగా అధికారులు, నాయకులు, అప్పటి ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో, పట్టణాల్లో చెత్త సేకరణపై ఎన్నో అవగాహణ కార్యక్రమాలు చేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా చేసి పారిశుద్య కార్మికులకు అప్పగిస్తే వాటిని చెత్త డంపింగ్ యార్డులలో వేరు వేరుగా వేసి కంపోస్ట్ తయారు చేసేందుకు ఉపయోగించేవారు. అలా ఎన్నో కార్యక్రమాలు చేసి చెత్త పై అవగాహన చేసినా ఫలితం లేకుండా పోయింది. తడి చెత్త, పొడి చెత్త అనేది లేకుండా అంతా ఒకే చోట వేసి ఎలాంటి హెచ్చరికలు లేకుండా శామీర్ పేట్ లో చెత్త డంప్ చేస్తున్నారు.

# గీతంలో నైతిక హ్యాకింగ్‌పై నైపుణ్య శిక్షణ...





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డైటా సైన్స్ (ఏఐ డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నైతిక హ్యాకింగ్ పై సాంకేతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.గీతంలోని శిక్షణ, యోగ్యతాభివృద్ధి విభాగం ప్రోత్సహంతో,న్యూఢిల్లీలోని ఎడ్యు స్కిల్స్ సౌజన్యంతో, ఏఐ డీఎస్ విద్యార్థి విభాగం హ్యాక్ ఆప్స్ క్లబ్ సహకారంతో దీనిని నిర్వహిస్తున్నారు.కోర్ ఇంజనీరింగ్ డీన్,స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల పర్యవేక్షణలో, ఏఐ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వి.శిరీష నిర్వహణలో డాక్టర్ టి. శశివర్ధన్ ఈ మూడు రోజుల కార్యశాలను సమన్వయం చేస్తున్నారు.ఆచరణాత్మక నైపుణ్యాలు,సైబర్ భద్రత,నైతిక హ్యాకింగ్ పద్ధతులపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించి, వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని నిర్వహిస్తున్నారు.

## వీరప్ప దంపతులపై దాడి తగదు

**జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు**



**మెదక్, అక్షిత బ్యూరో :** దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు, సమాజ పెద్దలు నాయికోటి రామప్ప సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ కి పిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఇప్పపల్లి నరసింహులు మాట్లాడుతూ ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం జరిగితే ఉపేక్షించేది లేదని అన్నారు. వారితో పాటు సంగారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు ఏ రేవని సిద్దప్ప, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజి, సదాశివ పేట మండల అధ్యక్షులు నాగేశ్వర్, అశోక్, రవి తదితరులు ఉన్నారు.

## డైసెల్ ల్యాబొరేటరీస్ ను సందర్శించిన గీతం విద్యార్థులు...






**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** అనుభవపూర్వక అభ్యాసం, పరిశ్రమ సందర్శన కార్యక్రమాలలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్ పీ) ఎం.ఫార్మా, పరిశోధక విద్యార్థులు ప్రముఖ పరిశోధన ఆధారిత ఔషధ సంస్థ డైసెల్ లాబొరేటరీస్ ను సందర్శించారు.డైసెల్ చిరల్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ తల్లూరి గీతం విద్యార్థులను స్వాగతించగా, అధ్యాపకులు డాక్టర్ గటాడి శ్రీకాంత్,డాక్టర్ ప్రియా సింగ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్శనలో భాగంగా, విద్యార్థులు క్రోమాటోగ్రఫీ, స్పెక్ట్రోస్కోపీ,సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ యూనిట్లతో సహా వివిధ విశ్లేషణాత్మక విభాగాలను పర్యటించారు.పరిశ్రమ నిపుణులు వారికి డేటా సమగ్రత, సిస్టమ్ అనుకూలత,నాణ్యత నిర్వహణ వ్యవస్థల గురించి వివరించారు.పారిశ్రామిక ప్రమాణాలు,ఉత్తమ పద్ధుతులపై వారికి అవగాహన కల్పించారు. విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ,నాణ్యత నియంత్రణ, నియంత్రణలపై విద్యార్థులు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.ఈ సందర్శన తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ-ప్రపంచ అనువర్తనాలతో సమర్థవంతంగా అనుసంధానించడమే గాక గీతం యొక్క ఫలిత-ఆధారిత విద్య (ఓబీఈ) ఫ్రేమ్ వర్క్ తో అనుసంధానించి,పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేసింది. ఇంత మంచి పర్యటనను ఏర్పాటు చేసినందుకు స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్,అధ్యాపకులు డాక్టర్ బి.దుర్గాప్రసాద్,డాక్టర్ పి.ప్రతీక్,డాక్టర్ సి.బప్పాదిత్య, డాక్టర్ గటాడి శ్రీకాంత్,డాక్టర్ ప్రియాసింగ్ లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీసు నాఖాభంది

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 14, అక్షిత న్యూస్:** ప్రజలకు మెరుగైన భద్రతా చర్యలను అందించేందుకు జిల్లాకు చూట్టూ ఉన్న సరిహద్దు మార్గాలను అష్టదిగ్బంధం చేసి నాఖాభంది చేయనున్నట్లు ఎస్పీ నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోనికి వచ్చే అక్రమ రవాణా, అనుమానితుల, రౌడీషీటర్ల కదలికలు, గంజాయి రవాణా, అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా నేరస్తుల కదలికలు గుర్తించి అక్కడికక్కడే వారిని నివారించడం ద్వారా నేరాలను అదుపు చేయడం జరుగుతుందన్నారు. నాఖాభంది నిర్వహించే ప్రాంతాలు, సూర్యాపేట రూరల్ టేకుమట్ల ఖమ్మం హైవే, పెనపహడ్– మాచారం, సూర్యాపేట టౌన్ కెసారం రోడ్డు పాత ఎస్పి ఆఫీస్, చివ్వెంల రోడ్ బీబిగుడెం, నాగారం సర్కిల్ తిరుమలగిరి– ఈదులవర్రే తండా, వెలిశాల, అర్వపల్లి జంక్షన్, తుంగతుర్తి సర్కిల్ పసునూరు శివారు, మద్దిరాల – కుంటిపల్లి నూతనకల్ – బిక్కుమల్ల, మునగాల సర్కిల్, కూడలి (కాకరవాయి), మామిల్లగూడెం, సిరిపురం (నాయకినిగుడెం), కోదాడ రూరల్ సర్కిల్, అనంతగిరి, శాంతినగర్, రామాపురం రోడ్డు, దొండపాడు, పులిచింతల ప్రాజెక్ట్, కోదాడ టౌన్ సర్కిల్, హుజూర్నగర్ ఫ్లైఓవర్, ఖమ్మం రోడ్, హుజూర్నగర్ సర్కిల్, వేపల సింగారం (మేల్లచెరువు రోడ్), మట్టపల్లి బ్రిడ్జి, చిల్లేపల్లి బ్రిడ్జి, జనపహడ్ దామరచర్ల రోడ్ లలో ఉంటుందని తెలిపారు.

## మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్**

**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపైన అవగాహన**




**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బేగంపేట,హైదరాబాద్ జాతీయ సేవా పథకం చైర్మన్,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.పద్మావతి,యూనిట్ 1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జీ.నరసింహులు,యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.మధుకర్ రావుల ఆధ్వర్యంలో ఆరవ రోజు మంగళవారం ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరము సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఐనోల్, పెద్ద కంజర్ల గ్రామాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాదక ద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వీధి వీధినా తిరుగుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ పోస్టర్లను అతికించారు.జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థి దశలో జ్ఞాన సమపార్ధనకు ఎక్కువ సమయం కేటాయించాలని, క్రమశిక్షణతో పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు సమాజ విలువల పట్ల అంకితభావంతో ఉండాలని సూచించారు.కళింగ కృష్ణ కుమార్ ప్రేరణాత్మక సందేశాన్ని ఇచ్చినందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ప్రోగ్రాం ఆఫీసర్లు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పాఠశాల ఆవరణలో శాస్త్రీయ నృత్యం, జానపద సామాజిక అంశాలపైన నాటకాలను ప్రదర్శించి ప్రజలను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి,యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక, సైబర్ క్రైమ్స్‌పైన అవగాహన పెంచుకోవాలి

**మెప్మా టి.ఏం.సి - రమేష్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ మహానగర పాలక సంస్థ దేశాయిపేటలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వరంగల్ మహానగర పాలక సంస్థ మెప్మ టి.ఏం.సి. కంజర్ల రమేష్,జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి, సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెప్మ టి.ఏం.సి మాట్లాడుతు ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలనీ, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారనీ. మోసపూరితమైన అప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారనీ. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువయ్యాయనీ తమ కుటుంబ సభ్యులో ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికిపోయాడు అని కాబట్టి వెంటనే ఎక్కువమొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే అవదిలేస్తమని బయభ్రాంతులకు గురిచేస్తే నేరుగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఉన్నదని, తాము కాపాడుకోవచ్చునీ, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారన్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.

అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి మాట్లాడుతూ వివిధ పథకాలు అందించే స్కీముల గురించి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణభారతి యూత్ వెల్ఫేర్ సొసైటీ,నిర్వాహకులు,సీనియర్ జర్నలిస్ట్ డా, పాలడుగుల సురేందర్, మెప్మ సి.ఓ.లు రమాదేవి, అలీ, స్వయం సహాయక సంఘాల మెప్మ టి.ఎల్.ఎఫ్ రజిత, ఆర్.పి.లు స్వరూప, జ్యోతి, ఫాతిమా, వనజ , సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, శిరీష,కళాకారులు సంస్థ సిబ్బంది బ్యాంక్ ఖాతా దారులు, పాల్గొన్నారు.



# "అక్షిత" న్యూస్ కథనానికి స్పందన

**స్పందించి నీరు ఖాళీ చేయించిన ఎంపీడీవో**


అండర్పాస్‌లో నీళ్లు..
అవతలివైపుకు పోయేదెట్ల?
14 Oct 2025 - Page 5

**వలిగొండ/ అక్షిత న్యూస్:** అండర్ పాస్ లో నీళ్లు.. అవతలి వైపు పోయేది ఎట్లా? అనే శీర్షికతో మంగళవారం రోజున కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిబ్బందితో వెళ్లి అండర్పాస్ బ్రిడ్జిని పరిశీలించి అక్కడి రైల్వే అధికారులతో మాట్లాడారు. వర్షం కారణంగా ఎదుల్లగూడెం, పోద్దటూరు గ్రామాల మధ్య రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ లోకి 9 అడుగుల మీరు వచ్చి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామపంచాయతీ సెక్రటరీ కి సూచనలు ఇచ్చి బోరు మోటర్ సహాయంతో అందులో నీటిని మొత్తం తోడించడం జరిగింది. నేను మొత్తం ఖాళీ అవడానికి సుమారు రెండు రోజులు పడుతుందని తెలిపారు. దీనికి స్పందించి సమస్యకు తాత్కాలిక పరిష్కారం చేసిన అధికారులకు, అక్షిత న్యూస్ యాజమాన్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.





## 25న నల్గొండలో సదర్ సమ్మేళనం

**సదర్ సమ్మేళనానికి మంత్రి కోమటి రెడ్డిని ఆహ్వానించిన అఖిల భారత యాదవ సంఘం**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** ఈనెల 25న నల్లగొండ నాగార్జున కాలేజ్ గ్రౌండ్ లో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని యాదవ సంఘం నేతలు స్వయంగా కలిసి ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాదులోని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ సంఘం నేతలు కలిశారు. ఈ సందర్భంగా సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనం పోస్టర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఏడు కొండలు, మాజీ కౌన్సిలర్ అల్లి సుభాష్ యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ (దేవుని వెంకన్న), మద్ది శ్రీనివాస్ యాదవ్, గంగుల చందు వంశీ యాదవ్, బెల్లి నాగరాజు యాదవ్, చిన బోయిన వెంకన్న యాదవ్, శివ, వంశీ, లింగయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




## యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు

### గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

### పి లక్ష్మారెడ్డి, ఎస్ఐ హుస్నాబాద్

**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని " మీర్జాపూర్ గ్రామంలో" నిర్వహించడం జరిగింది హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు గంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో కూడా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఎక్కడికి వెళుతున్నారు ఎవరెవరితో తిరుగుతున్నారు ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి అడిక్షన్ సెంటర్లో చికిత్స మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఇప్పుడే వస్తాము తక్కువ దూరం కదా అని హెల్మెట్ పెట్టుకోకుండా అశ్రద్ధ చేయవద్దు, రోడ్డు ప్రమాదం ఎవరికి ఎప్పుడు ఎలా జరుగుతుందో ఎవ్వరూ ఊహించలేరు, ఎంత పెద్ద రోడ్డు ప్రమాదమైన తలకు దెబ్బతలగకుండా ఉంటే బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు రోడ్డు విశాలంగా అయినందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు స్నేహ సౌమ్య, అరుణ, శంకర్ బాబు నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

### ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. దివంగత నేత మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి.నాకు అయనతో వ్యక్తిగత సంబంధం ఉంది అయన మరణం తీరని లోటు.ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కరోనా వచ్చి అందరు బయపడుతుంటే గోపినాథ్ అయన కార్యకర్తలతో ఖమ్మం వచ్చి కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేసి గెలుపు కొరకు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో మనం కూడా కష్టపడి పనిచేసి మాగంటి గోపినాథ్ సతీమణి సునీతని గెలిపించి రుణం తీర్చుకోవాలని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు విసుగుచెంది మరలా కేసీఆర్ ముఖ్యమంత్రి గా రావాలని కోరుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన దొంగ హామీలు రైతు రుణమాఫీ రైతు భరోసా రైతు బందు నిరుద్యోగ భృతి 4వేల పెంక్షన్ ప్రతి మహిళకు 2500 ఆడపిల్లలకు స్కూటీలు కల్యాణలక్ష్మి తులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతుందని ఈ విషయాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసీ కృష్ణ టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఖమర్ మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ డీప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్ మండల అధ్యక్షులు వీరు నాయక్ మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు కూరాకుల వలరాజు బుడిగం శ్రీను పసుమర్తి రామ్మోహన్ జ్యోతి రెడ్డి రుద్రగాని శ్రీదేవి ఉపేందర్ ముక్కాల రాజేష్ దనాల శ్రీకాంత్ భారతి రాణి కొల్లు పద్మ షకీనా శంసుద్దీన్ పల్లా రాజశేఖర్ మాజీ సర్పంచ్ హరిప్రసాద్ మెంటం రామారావు చెరుకూరి ప్రదీప్ లక్ష్మణ్ నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి

### ఎస్ఎస్టి సంస్థ అవగాహన కార్యక్రమం



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామంలో ఎస్ఎస్టి (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్) సంస్థ ఆధ్వర్యంలో, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సహకారంతో సంక్షేమ పథకాలు, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గ్రామ బస్టాండ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు కళాజాత రూపంలో ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన లను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత వివరాలను ఎవరికీ ఇవ్వకూడదని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిజిబి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, జిల్లా కోఆర్డినేటర్ శేఖర్, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, కౌన్సిలర్లు ప్రదీప్ కుమార్, ఆంజనేయులు, కళాకారులు నారాయణ టీం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫసల్ భీమా ప్రైవేటీకరణ 'దోపిడీకి గురవుతున్న రైతాంగం':మాదినేని రమేష్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి,వరి పంటలను తెలంగాణ రైతు సంఘం నేతలు పరిశీలించారు.సంబంధిత రైతులు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు మూడు నుండి నాలుగు క్వింటాళ్లు మాత్రమే వస్తుందని పత్తి ఎకరాకు 60,000 రూపాయలు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షాల వల్ల పత్తి పూర్తిగా రాలిపోయిందని ఎకరాకు 40 నుంచి 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని వరి పంట చేతికి వచ్చే దశలో వైరస్ వాతావరణ పరిస్థితుల వల్ల పంట మొత్తం ఎరుపు రంగు వచ్చి ఎకరాకు 30 వేల రూపాయలు పైగా నష్టం జరిగిందని రైతు సంఘం నేతల ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సర్వే చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం రైతులను దోపిడీ చేసే పథకంగా మారిందని విమర్శించారు.ఆదుకోవాల్సిన భీమా పథకం నుండి ప్రభుత్వం వైదొలగి ప్రైవేట్ కార్పోరేట్ కంపెనీలకు అప్పగించడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి,మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు,సీనియర్ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, అయినాల రామలింగేశ్వర రావు,సత్తెనపల్లి నరేష్,స్థానిక రైతులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## సీసీఐ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి: సీపీఎం




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** పెనుబల్లి మండల పరిధిలోని వి.ఏం.బంజర పట్టణంలో గల అమరజీవి చలమాల సూర్యనారాయణ భవనంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు చిట్టిమోదుల కృష్ణ అధ్యక్షతన ప్రజాసంఘాల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్న పత్తి,వరి పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని,రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ ప్రణాళిక రూపొందించక పోవడంతో రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని విఠల్ ఆవేదన వ్యక్తం చేశారు.అధిక వర్షాలు,వరదలకు దెబ్బతింటున్న పంటలకు పరిహారం కోసం పంటలబీమా పథకం కూడా అమలు కావటం లేదని,వ్యవసాయ రంగంపై ప్రణాళిక లేకుండా రైతులని రేవంత్ రెడ్డి ఎలా రాజులుగా చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాలను ప్రారంభించి, రైతులను ఆదుకోవాలని, మోడీ ప్రభుత్వం విదేశీ పత్తిపై దిగుమతి సుంకాలను ఎత్తివేయడంతో,విదేశీ పత్తి మోజులో స్వదేశీ రైతులు పత్తిని కొనుగోలు చేయటం లేదని,తక్షణమే పాలకులు పత్తి కొనుగోలు సిసిఐ ద్వారా ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి జీవో నెంబర్ 9 ని అమలు చేసే పద్ధతుల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, గుడిమెట్ల బాబు,తడికమళ్ళ చిన్న వెంకన్న,కండే సత్యం, ప్రసాద్,రవీంద్ర,నాగేశ్వరావు, గోపులు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పటాకులు అమ్మటానికి పర్మిషన్ తప్పనిసరి

**జినోమ్ వ్యాలీ సీఐ గురువయ్య**



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, పర్మిషన్ కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని జీనోమ్ వ్యాలీ ఇన్ స్పెక్టర్ గోపగాని గురువయ్య అన్నారు. బాణసంచా అమ్మకాలకు దుకాణదారులు ఈ నెల 16 లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతులు లేకుండా పటాకుల షాపులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు తిరస్కరించబడుతాయి అని సీఐ గోపగాని గురువయ్య స్పష్టం చేశారు. వివరాలకు జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని అయన తెలిపారు తెలిపారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**మెడికల్ కళాశాలలో క్రీడా మైదానం**

**కలెక్టర్ పి ప్రావీణ్య**



**మెదక్, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడా మైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం (స్పోర్ట్స్ గ్రౌండ్) ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో పర్యటించారు. ఆర్ అండ్ బి (రోడ్స్ అండ్ బిల్డింగ్స్) ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి (డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ) జి జి హెచ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలిసి కళాశాల ప్రాంగణంలో స్పోర్ట్స్ గ్రౌండ్ ఏర్పాటుకు కొరకు అవసరమైన స్థలం సర్దుబాటు మార్గాలపై సమీక్షించారు. కళాశాల విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక వికాసం, పెంపొందుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణంలో క్రికెట్ ప్రాక్టీసింగ్ నెట్ కోర్టులు , వాలీబాల్ కోర్ట్, త్రోబాల్ కోర్టు, బాస్కెట్‌బాల్ కోర్ట్ బ్యాడ్మింటన్, వంటి క్రీడలకు అనువైన మల్టీపర్పస్ ప్లే గ్రౌండ్ రూపకల్పన చేయాలని జిల్లా క్రీడా అధికారి ఖాసీం భెగ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నర్సింలు, రవికుమార్ ,జి జి హెచ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో మన్నెంకొండ కుటుంబానికి రూ. 20 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేత

**సామాజిక భద్రతకు ఆదర్శంగా నిలుస్తున్న ఇన్స్యూరెన్స్ పథకాలు - ప్రతి కుటుంబం ఉపయోగించుకోవాలి!**

**పెద్దమందడి టీ.జీ.వీ బ్యాంక్ మేనేజర్ జ్ఞానేష్ గౌడ్ ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపుకు కృషి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల గ్రామానికి చెందిన వాకిటి మన్నెంకొండ (60) కరెంట్ షాక్‌తో మరణించగా, ఆయన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పెద్దమందడి శాఖ ద్వారా పొందిన ఎస్‌బిఐ జనరల్ ఇన్స్యూరెన్స్ కింద రూ. ఇరవై లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ మంజూరైంది. ఈ మేరకు మన్నెంకొండ భార్య వాకిటి వెంకటమ్మకు చెక్కును బ్యాంకు మేనేజర్ జ్ఞానేష్ గౌడ్, ఎస్‌బిఐ జనరల్ ఇన్స్యూరెన్స్ బి.డి.ఎం. నరేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ జ్ఞానేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద గత మూడు నెలల్లో ఐదుగురికి రెండు లక్షల రూపాయల చొప్పున క్లెయిమ్‌లు అందజేశామని తెలిపారు. అలాగే ప్రతి ఖాతాదారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన (రూ. 436), ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన (రూ. 20), ఎస్‌బిఐ జనరల్ ఇన్స్యూరెన్స్ (రూ. 1000 మరియు రూ. 2000) పథకాలు తప్పనిసరిగా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, బ్యాంకు మిత్ర గట్టు రాధకృష్ణ, సింగిరెడ్డి ఆంజనేయులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటీన్స్ ఫుడ్ తీసుకోవాలి

**సీడీపీఓ రేఖల మమత**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ అర్బన్ ఐసీడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16 వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమత ఆదేశానుసారం , ఇస్లాంపురం సెక్టార్ , పరిధిలోని సుందర్ నగర్ 1, 2, 3, 4 అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం షెడ్యూల్లో భాగంగా ఆరోగ్యకరమైన వంటకాలపై, స్థానిక ఉత్పత్తులు, బొమ్మలు, పౌష్టిక ఆహార పదార్థాల వినియోగంపై అవగాహన, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం కిశోర బాలికల కోసం రక్తపరీక్షలు నిర్వహించడం - హీమోగ్లోబిన్ పరీక్ష

ఏర్పాటు చేశారు. సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ విటమినులు, మినరల్స్ ప్రోటీన్స్ లభించే ఆరోగ్యకరమైన ఫుడ్ తీసుకోవాలని ప్రతి రోజు మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు కూరగాయలు పండ్లు మాసం గ్రుడ్లు చేపలు ఎంత ముఖ్యమో చిరుధాన్యాలు కూడా అంతకన్న ముఖ్యం చిరు ధాన్యాలను ప్రతిరోజు మొలకల రూపంలో కానీ జావా రూపంలో కానీ రొట్టెల చేసుకొని తీసుకోవాలని వివరిస్తూ స్థానికంగా దొరికే వస్తువులతో బొమ్మలను తయారు చేసుకొనే విధానాన్ని ఆ బొమ్మలతో పిల్లలకు విద్యాబోధన వలన పిల్లల మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. చిన్న తనం నుండి ప్రతి ఆడపిల్లకి పోషకాహారం అందిస్తే వారు కౌమార దశలో రక్తిహీనతకు గురికాకుండా కాపాడుకుంటామని కిషోర బాలికకు ఎక్కువగా ఐరన్ కు సంబంధించిన పల్లి పట్టీలు రాగి లడ్డు నువ్వుల లడ్డు లాంటివి ఎక్కువగా ఇవ్వాలన్నారు. పరిసర ప్రాంతాల్లో పాఠశాల ప్రాంతంలో అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవడం వలన ఆర్గానిక్ పంటలు పండించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరిస్తు పోషణ ఆరోగ్యం పరిశుభ్ర త్రాగునీరు పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ కె.నాగమణి, అంగన్వాడీ టీచర్స్ పి.పద్మ, టి.శ్రీదేవి, టి.సరిత, ఎ.ఝాన్సీ, హెల్పర్లు స్వరూప రమాదేవి, నాగమణి, సునీత,ఆశ వర్కర్లు కే.రాణి, ఎ.మల్లీశ్వరి, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు. పెద్దలు పాల్గొన్నారు.